


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

12 సోమవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## కోట మైసమ్మ తల్లి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**కోదాడ - అక్టోబర్ 11 (సత్యనిష్ట)**కోదాడ పట్టణం లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ కోట మైసమ్మ తల్లి దేవాలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుటకు కమిటీ సభ్యులు నిర్ణయించినారు. ఆదివారం అమ్మవారి ఆలయ ప్రాంగణం లో ఉత్సవాల కు సంబంధించిన కర పత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడా రు. నేటి నుంచి పది రోజుల పాటు వేద పండితుల చే జరుగు కార్యక్రమాల్లో పట్టణ మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కుంకుమ పూజ లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఉత్సవాలను విజయ వం తం చేయాలని పిలుపు నిచ్చారు. కాగా నేడు తెల్లవారు జామునే అమ్మ వారికి అభిషేకాలు చేసితీరొక్క పూలతో అలంక రించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షు లు వేముల రాముడు, ప్రధాన కార్యద ర్శి కోట శ్రీనివాస రావు, కోశాధికారి కోటగిరి వెంకట నారాయణ, ఆవుల రామారావు, తోట శ్రీను, పైడిమర్రి వెంకట నారాయణ, పెద్ది అంజయ్య, వట్టివేళ్ళ రవీందర్ రెడ్డి, చీదెళ్ల సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

## వసూళ్లకు పాల్పడుతున్న జర్నలిస్టులు ఆరోపిస్తున్న అనంతగిరి మండల ప్రజలు



**కోదాడ-అక్టోబర్ 11 (సత్యనిష్ట)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గ పరిధిలోని అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామం లో ఇసుక రవాణా జరుగుతున్న క్రమం లో విలేకరులగా కొన సాగుతున్న కొంత మంది వ్యక్తులు వారి పైన సెటిల్మెంట్లు కుదరక ఇసుక అక్రమంగా తోలుతు న్నారు. కదా మాకేమిస్తారు అని బెదిరిస్తూ వారు అడిగిన అమౌంట్ ఇవ్వక పోతే అధికారులకు పట్టిస్తామ ంటూ లేదా మాకు మామూలు ఇస్తారా అని బెదిరిస్తున్నారని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. కానీ నిజాన్ని వెలుగు లోకి తీసుకొచ్చి ప్రజలకు న్యాయం చేసే జర్నలిస్టులు ఈ రీతిగా అన్యాయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని మండలం లో ఉన్న ప్రజలు విలేకరులను చిన్న చూపు చూడటం మొదలైంది. ఇది ఇలాగా ఉంటే అధికారులు ఇసుక తోలుతున్న పట్టించుకోవట్లేదని వారి పైన వార్త కథనాలు రాయటం మొదలు పెడుతున్నారని విమర్శలు వేల్లి వెతుకు తున్నారు. ప్రజల సమస్యల పట్ల పోరాడాల్సిన జర్నలిస్టులే ఇలా చేయటం సరికాదని వాపోతున్నారు. నియోజక వర్గం లో ఎక్కడైనా, ఏ మండలం లో నైనా చేస్తున్నారా, ఇక్కడే చేస్తున్నారా, అన్ని మండలాల్లో పరిస్థితి ఏ విధంగా ఉంది. బెదిరిస్తున్నారా, బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నారా, మేము కూడా పెద్ద పార్టీల నేతలకు పరిచస్తులమే అని సెల్ఫీ ఫోటోలు దిగినవి చూపిస్తున్నారా నే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత రోజు లలో స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు అన్యాయాన్ని ఎదిరించేందుకు ఆయుధంగా ఉపయోగిస్తున్న ఈ రోజుల్లో, మేము విలేకరులము, మాకు అక్రిడేషన్ కార్డు ఉంది. మేం ఏం చేసినా సరిపోతుంది అంటున్నారా అయితే అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యుటిఎఫ్ కోదాడ డివిజన్ సమాజ హిత కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

- **ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన..**
- **ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంఈఓలు సలీం షరీఫ్, తల్లాడ శ్రీనివాసరావు**



**కోదాడ-అక్టోబర్ 11 (సత్యన్నిష్ట)** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో సమాజ హితం కోసం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమని ఎంఈఓలు ఎం.డి. సలీం షరీఫ్, తల్లాడ శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మెడివిజన్ కంటి వైద్యశాల సౌజన్యంతో యుటిఎఫ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ యూటీఎఫ్ సంఘం లక్ష్యాలు అధ్యయనం, అధ్యాపనం తో పాటు సామాజిక స్పృహ తో కూడిన సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని అన్నారు. విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తూనే సమాజం లోని ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల బాధ్యత గా వ్యవహరించడం అభినంద నీయమని పేర్కొన్నారు. ప్రజలకు అవసర మైన వైద్య సేవలను ఉచితంగా అందించే ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. యుటిఎఫ్ తన లక్ష్యాలైన అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ ను కొనసాగిస్తూ మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వ హించాలని ఆకాంక్షించారు. మెడి విజన్ కంటి వైద్యశాల సహకారం తో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు, అవసర మైన వైద్య సలహాలు పొందే అవకాశం కల్పించడం ప్రశంస నీయమని పలువురు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాలు సామాజిక బాధ్యతను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి స్ఫూర్తి దాయకమని అభిప్రాయ పడ్డారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు లు మాట్లాడు తూ తమ సంఘం ఆధ్వర్యం లో నిర్వ హించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన ఉందన్నారు. సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు కంటి అద్దాలు అంద జేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శు లు నాగేశ్వర రావు, జ్యోతి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు టి.ఏ. జనార్ధన్, జెవివి జిల్లా గౌరవ ఆధ్యక్షుడు శ్రీనివాస రావు, టాప్రా డివిజన్ కార్యదర్శి శివ రామయ్య, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఉపేందర్, మోతిలాల్, మండల బాధ్యులు ఉపేందర్, బాబు, సైదులు, బాలరాజు, గోపయ్య, ఆంజనేయులు, శ్రీనివాస చారి, ఖాదర్, బ్రహ్మయ్య, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు లో ఉద్యమకారులు ముందుండాలి

**తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు**

**కోదాడ - అక్టోబర్ 11 (సత్యనిష్ఠ)** కోదాడ తెలంగాణ ఉద్యమ కారులు డిగ్రీ పాస్ అయినయం యల్ ఎల్ సి ఓటు నమోదు చేసు కోవాలని తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణం లోని ఉద్యమ కారులు ఆవుల రామారావు నివాసం లొ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లొ పాల్గొన్న అయన మాట్లాడుతు నవంబర్ 6 లోపు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల యం యల్ సి ఎన్నికలకు ప్రతి ఒక్క పట్టభద్రులు విధిగా ఓటు నమోదు చేసు కొవాలని కోరారు. మన ఓటు, మన గొంతుక నినాదం తొ ఉద్యమ కారులు ఉద్యమ స్ఫూర్తి తొ ఓటు నమోదు లో కీలక పాత్ర పొంచిచాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమం లొ తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రాష్ట్ర నాయకులు జోగు అంజయ్య, బోళ్ల జగన్నాథం, రామాచర్ల బాల నర్సయ్య, కుకడపు బాబు, ఏనుగుల ఏలేశ్వరావు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, వీరండి నారాయణ, పల్లెల రామ్, లక్ష్మణ్, బచ్చు రాజ్యం, సరోజన తదితరులు పాల్గొన్నారు.



# నడిగూడెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు



కోదాడ - అక్టోబర్ 11 (సత్యనిష్ఠ) కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం మండలం లో సాగర్ కాల్వ కింద గల ఆర్ 9, (మైన్) ఎల్ 34, ఎల్ 35, ఎల్ 36 లిఫ్టుల కింద ఆయకట్టు గ్రామాలు సాగర్ 7 నీళ్లు రాక పోవడం తో బోర్ల కింద, బావుల ద్వారా నాట్లు పెట్టి వర్షాలు రాక కరెంటు సరఫర సక్రమంగా లేక పోవడంతో నాట్లు పెట్టిన పొలాలు ఎండి పోయి నీటి సరఫరా లేని పొలాల ను బీడులు ఉంచి రైతులు దిక్కు తోచని అయోమయ పరిస్థితి లో ఉన్నారు. నాన్ ఆయకట్టు గ్రామాల రైతులు చెరువులు నిండక బోరు బావుల కింద పొలాలు చేసి కరెంటు సక్రమంగా అందక, వేసిన పంట పొలాలు ఎండి పోయి లక్షల్లో పెట్టు బడులు పెట్టి నష్ట పోయి తీవ్ర ఆవేదన తో కొట్టు మిట్టాడు తున్నారు. పత్తి, కంది, పెసర తదితర పంటలు వేసి ఎల్ నినో ప్రభావం తో వర్షాలు రాక తదితర పంటలన్నీ రైతు చేతి కందక రైతులంతా తీవ్ర ఆవేదన తో అవస్థలు పడుతున్నారు. అదే విధంగా రైతు కూలీల కు గ్రామాల లో సరిపడా పని లేక అగమ్య గోచరంగా అల్లాడు తున్నారు. కావున మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి మండల ప్రజలను ఆదు కోవాలని, బృందావనాపురం గ్రామ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు. లేని ఎడల మండలంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ధర్నాలు, బందులు, రాస్తారోకోలు నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచైనా సరే కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాడతా మన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే కరువు మండలంగా ప్రకటించాల ని డిమాండ్ చేశారు.

# నడిగూడెం మండల మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ సమావేశం



కోదాడ - అక్టోబర్ 11 (సత్యనిష్ఠ) నడిగూడెం మండలంలో రూరల్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ సంఘం సర్వసభ్య సమావేశం జరిగినది. సమావేశం లో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడ మైనది. అట్టి రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసి యేషన్ నడిగూడెం మండల కమిటీ అధ్యక్షులు గా తాళ్లపల్లి భాస్కర్. ఉపాధ్యక్షులు గా కే నాగ భూషణం. ప్రధాన కార్యదర్శి గా కొత్త ఉపేందర్, గౌరవ అధ్యక్షులు గా ఎస్కే బడే మియా, సహాయ కార్యదర్శి గా జానపాటి వీరబాబు, కోశాధి కారి నవీన్. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె నసీర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బెల్లంకొండ రాంబాబు, మరొక సహాయ కార్యదర్శి నాగేశ్వర రావు . సతీష్ మరియు రఫీని నూతన కమిటీ లో ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశం లో సూర్యాపేట జిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొంతగాని రవిబాబు, మరియు జిల్లా ఉపాధ్యక్షులు భూతం శ్రీనివాస రావు, జిల్లా నాయకులు కె.ఎల్.ఎన్ గౌడ్, మునగాల మండల అధ్యక్షులు శ్రీశైలం, కోదాడ మండల అధ్యక్షులు పి నాగరాజు, ఈ సర్వసభ్య సమావేశంలో అత్యధిక సంఖ్యలో మెడికల్ ప్రాక్టీషనర్ లు, పాల్గొనడం జరిగినది.

# తిప్పర్తిలో ఘనంగా అహింసా మహా కరుణ శాకాహార ర్యాలీ

- వీధివీధినా శాకాహార విశిష్టతపై అవగాహన




తిప్పర్తి-అక్టోబర్ 11 (సత్యనిష్ఠ): తిప్పర్తి మేజర్ గ్రామ పంచాయతీలో నల్గొండ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ తిప్పర్తి పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో "అహింసా మహా కరుణ శాకాహార ర్యాలీ" ఆదివారం అత్యంత వైభవంగా విజయవం తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గుండ సరోజనమ్మ జెండా ఊపి అట్టహాస ంగా ప్రారంభించారు. అనంతరం మిర్యాల గూడ, కోదాడ, చందూరు, నకిరేకల్లు, సూర్యాపేట తదితర ప్రాంతాల నుండి విచ్చేసిన పిరమిడ్ మాస్టర్లు తిప్పర్తి గ్రామ వీధులన్నింటిలో తిరిగి, శాకాహారం యొక్క విశిష్టతను చాటుతూ గ్రామ ప్రజలకు అద్భు తమైన శాకాహార సద్భావనను కలిగించారు. శాకాహారం తీసుకోవడంవల్ల కలిగే ఆరోగ్య, మానసిక మరియు ఆధ్యాత్మిక ప్రయోజనా లపై వీధివీధినా ప్రజలకు అవగాహన కల్పిస్తూ గొప్ప సందేశాన్ని అందించారు. ఈ మహా శాకాహార ర్యాలీ కార్యక్రమం గరికపాటి సుబ్రహ్మణ్యం (జీవనవనం పిరమిడ్ ధ్యానక్షేత్రం, మమ్ముదాపురం సారథ్యంలో, శ్రీ దొన్నాదుల సతీష్ బాబు (సాగర్) ఆధ్వర్యంలో కొనసాగింది. ర్యాలీ అనంతరం స్థానిక కృషి ఫంక్షన్ హాల్‌లో ముగింపు సభ వేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు శాకాహార విశిష్టతను విశదీకరించారు నలపరాజు శ్రీనివాస్ - తిప్పర్తి గ్రామ ప్రముఖులు, భూసాని జగదీశ్వర్ రెడ్డి - నల్గొండ జిల్లా పి ఎస్ ఎస్ ఎం,గౌరవాధ్యక్షులు, భూసాని కృష్ణారెడ్డి, అనంతల సత్యనారాయణ, మంచుకొండ నాగరాజు - సీనియర్ పిరమిడ్ మాస్టర్, శ్రీనివాస్ ఏ వాసు (శ్రీరామ షాప్) - తిప్పర్తి వాసవి క్లబ్ సభ్యులు, బ్రహ్మదేవర అశోక్, కర్నాటి రాంబాబు - మిర్యాలగూడ డాక్టర్ అంజయ్య, వాసుదేవరావు, లలితా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో శ్రీ మేఘా హౌసింగ్ కాలనీ ఘనంగా ప్రారంభం




నల్లగొండ-అక్టోబర్ 11( సత్య నిష్ఠ): నల్లగొండ జి.వి. గూడెం, మేళ్లదుమ్మలపల్లి రోడ్డులో రాయల్ శ్రీ మేఘా హౌసింగ్ కాలనీ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం 9 గంటలకు పూజా కార్యక్ర మాలతో బుకింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బషీర్, , అజీమ్ ముద్దిన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలో నల్లగొండ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ లేఅవుట్ డి టి సి పి, ఆర్ ఇ ఆర్ ఏ అప్రూవ్డ్ ప్రాజెక్ట్ అని, ఎల్ పి నెంబర్: 0106/జి పి/ఎస్ డబ్ల్యూడి ఎల్/2026/ఎస్ ఎల్ జి తో 100% వాస్తు ప్రకారం అభివృద్ధి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వెంచర్ లో ప్లాట్లు, ఇండ్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక వసతులతో కూడిన గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దుతున్నామని, తక్కువ ధరలో మంచి ఇన్వెస్ట్మెంట్ అవకాశం అని తెలిపారు.

## 34 శాతం రిజర్వేషన్ల పేరుతో

# బీసీలను మోసం చేసిన సీఎం చంద్రబాబు

- చంద్రబాబు బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- పార్లమెంట్‌లో చట్టం చేసైనా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



నల్లగొండ-అక్టోబర్ 11(సత్యనిష్ఠ) ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నిక ల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా మని ప్రకటించి, న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిసినా తగిన చట్టపరమైన చర్యలు తీసుకోకుండా బీసీలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోలు న్యాయస్థానాల్లో నిలబడలేవని తెలిసినా కావాలని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మభ్యపెట్టింది అన్నారు. తప్పుడు జీవులతో బీసీలను మోసం చేసిన చంద్రబాబు బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, అవసరమైతే పార్లమెంట్‌లో చట్టం చేయించి బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేయాలని జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు.

# భారత్-జపాన్ దేశాల మధ్య సంబంధాలు బలోపేతం కావాలి

- **తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**హైదరాబాద్-అక్టోబర్ 11 (సత్య నిష్ఠ):**హైదరాబా ద్‌లోని హైటెక్ సిటీ సైబర్ గార్డెన్స్‌లో ఆదివారం హైదరాబాద్ జపాన్ ఫెస్టివల్-2026 కార్యక్రమాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్--జపాన్‌లోని మియోషి నగరాల మధ్య సిస్టర్ సిటీ భాగస్వామ్యం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలను చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జపాన్ సంస్కృతి, కళలు, సాంకేతికత, సంప్రదాయాలను ప్రతిబింబించే స్టాళ్లను సందర్శించారు. జపాన్ ప్రతినిధులతో ముచ్చటించి, ప్రదర్శనల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ "భారతదేశం, జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్, మియోషి నగరాల మధ్య ఏర్పడిన సిస్టర్ సిటీ భాగస్వామ్యం 20 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయమని తెలిపారు. ఇలాంటి అంతర్జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలు ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు విద్య, సాంకేతికత, పరిశ్రమలు, పర్యాటకం, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారానికి దోహదపడతాయని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, క్రమశిక్షణ, పారిశ్రామిక అభివృద్ధిలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఐటీ, ఫార్మా, పరిశ్రమలు, ఆవిష్కరణల రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోందని పేర్కొన్నారు. తెలంగాణ, జపాన్ మధ్య విద్యా, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఏర్పడాలని ఆకాంక్షించారు. భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన దేశాల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహాషి, మియోషి నగర డిప్యూటీ మేయర్ తెరువో యమజాకి, జపాన్‌కు చెందిన ఇతర ప్రముఖ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బైరెడ్డి హేమలత వెంకట్ రెడ్డి



**నల్గొండ, అక్టోబర్ 11 ( సత్య నిష్ఠ):**నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన ముషంపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి హేమలత వెంకట్ రెడ్డిని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో నూతన చైర్మన్ హేమలత వెంకట్ రెడ్డితో పాటు పలువురు నూతన పాలకవర్గ సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీ పనిచేయాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందించి, మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అత్యధిక ప్రవేశాలు రావాలి

- **ప్రవేశాల పెంపునకు కృషి చేయాలి**
- **బీఆర్ఏఓయూ ప్రవేశాలకు ఈ నెల 13 వరకు గడువు**
- **డాక్టర్ బి. ధర్మానాయక్**

**నల్లగొండ-- అక్టోబర్ 11 (సత్య నిష్ఠ)**

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కోర్సుల్లో గతంలో మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా అత్యధిక సంఖ్యలో ప్రవేశాలు నమోదయ్యేలా కృషి చేయాలని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ సూచించారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 13వ తేదీతో గడువు ముగియనుందని, గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.




ఆదివారం నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రంలో అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డాక్టర్ బి. ధర్మ నాయక్ మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ కోర్సులు, ప్రవేశాల వివరాలను వెల్లడించారు.

ఉన్నత విద్యను అందరికీ చేరువ చేయడంతోపాటు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో బీఆర్ఏఓయూ పలు కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చిందని ధర్మ నాయక్ తెలిపారు. యూనివర్సిటీ ద్వారా బీఏ, బీకాం, బీఎస్సీతోపాటు ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని వివరించారు. ఉద్యోగాలు చేస్తున్నవారు, కుటుంబ బాధ్యతల కారణంగా సంప్రదాయ కళాశాలల్లో చదువుకోలేకపోతున్నవారు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమకు అనుకూలమైన సమయంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించే వెసులుబాటు ఈ విధానం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.

మారుతున్న పరిస్థితులు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుంచి పలు నూతన పీజీ కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎంఏ ఎడ్యుకేషన్, ఎంఏ ఎడ్యుకేషన్ (స్కూల్ అడ్మినిస్ట్రేషన్), మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎంఎస్‌డబ్ల్యూ), ఎమ్మెస్సీ జాగ్రఫీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్, ఎమ్మెస్సీ డేటా సైన్స్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంచుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.

విద్యార్థుల సౌలభ్యం కోసం ఎంపిక చేసిన డిగ్రీ, పీజీ కోర్సులను ఆన్‌లైన్ విధానంలోనూ అందిస్తున్నట్లు ధర్మ నాయక్ తెలిపారు. బీకాం తెలుగు మాధ్యమం, బీకాం ఇంగ్లిష్ మాధ్యమం, ఎంఏ తెలుగు, ఎంకామ్, ఎంబీఏ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ ఞఞఞ.ఎత్ఖశీబశీఅశ్రీఱఅవ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రాన్ని సంప్రదించి తదుపరి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

ప్రవేశాల పెంపునకు సమష్టి కృషి చేయాలి గడువు ముగియడానికి కొద్ది రోజులే మిగిలి ఉన్నందున అర్హులైన విద్యార్థులకు సమాచారం చేరవేసి, వారు సకాలంలో దరఖాస్తు చేసుకునేలా చొరవ తీసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో లినల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ భూక్యా వీరన్న, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.